## పత్తా లేని పంచాయతీ కార్యదర్శి



4 లో

- బిక్కుబిక్కుమంటున్నా గ్రామస్తులు
- ఎవరికి చెప్పాలో కూడా తెలియని ప్రజలు
- నేను ఇన్చార్జిగా వచ్చాను అంటూ నాకేం తెలియదు అంటున్న సాంబమూర్తి
- వీధిలైట్లు లేక చీకటి కోణంలో బుచ్చంపేట గ్రామం
- అయ్య బాబోయ్ ఆ పంచాయతీ సెక్రెటరీ మాకొద్దు



## భద్రాద్రి లో గంజాయిపై 'యుద్ధభేరి'


- "చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" పేరుతో భద్రాచలం పోలీసుల మాస్ కాంపెయిన్.
- 'డ్రగ్స్ రహిత ' సమాజమే లక్ష్యం!
- ప్రజల భాగస్వామ్యం అత్యవసరం: ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

8 లో


# DD9 వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 31 2025

## అరే ఓ సాంబ..

# క్యా కామ్రే తుమారా..

## పెద్దసారుకు ఆయన చెప్పిందే వేదం..

2 లో


భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 30,

సింగరేణి సెక్యూరిటీ విభాగంలో భాగమైన ప్రైవేట్ సెక్యూరిటీ గత 23 ఏండ్లుగా కొనసాగుతూ వస్తుంది. ఇక్కడ రాజీ పడకుండా సంస్థ ఆస్తులను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్నారు. కానీ కొందరు ఈ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి అధికారుల వద్ద చీకటి ఒప్పందాలు చేసుకొని వారి పరపతిని పెంచుకునే పనిలో పడ్డారు. అరే ఓ సాంబ నీకెందుకు మాపై కక్ష సాధింపు అని కొందరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు అధికారికి అన్ని విధాలుగా సహకరిస్తున్న వ్యక్తిపై ఆరోపణలు చేస్తున్నారు. మేము ఏది చేసినా తప్పుగా సృష్టికరించి దానికి ఒకటికి రెండు తప్పులను మూటగట్టి తన పబ్బం గడుపుకుంటున్నాడని కొందరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండని కాంట్రాక్టర్ పట్టించుకోకపోవడం పై సూపర్వైజర్ల పెత్తనం పెద్దసారుకు దగ్గరగా ఉన్న వారి చెప్పిందే వేదంగా నడుస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.

- సెక్యూరిటీ గార్డులపై చాడీల నుండి చెంచా గిరిదాక..
- నియంతలా వ్యవహరిస్తూ పెత్తనం చెలాయిస్తూ..
- అరాచకాలకు అన్ని ఆయనే కారణమట..
- టార్గెట్ చేసాడంటే.. సార్ ఉద్యోగం ఆపాల్సిందే..
- ప్రైవేట్ వ్యక్తి చేతిలో కీలుబొమ్మయిన పెద్ద సారు..
- ఇదయ్యా.. ఎస్ అండ్ పీసీ అధికారుల తీరు..

- తుఫాను దాటికి వనికిన ములుగు జిల్లా..
- జిల్లా వ్యాప్తంగా గురువారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్.
- వరి రైతుపై తుఫాను పంజా..
- రైతు కంట రక్తపు కన్నీరు..

## రాష్ట్రంపై విరుచుకుపడిన మెందా తుఫాను...



10 లో

## అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- రైతన్నలకు సీతక్క బరోసా
- నష్టపోయిన పంటను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..
- అప్రమత్తంగా ఉండాలని సూచన

10 లో




## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- రొంపికుంట పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

7 లో







## అరే ఓ సాంబ..

# క్యా కామ్రే తుమారా..

## పెద్దసారుకు ఆయన చెప్పిందే వేదం..

సింగరేణి సంస్థలో ఒకప్పుడు పని చేసిన సీనియర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్లు క్రమశిక్షణ బద్ధంగా పనిచేసే వారి నిజాయితీని నిరూపించుకున్న పరిస్థితులు ఉండేవి. కానీ కొన్ని రాజకీయ శక్తులు, అధికారులకు వత్తాసు పలికే వారికే ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థలో పని సునాయాసంగా అయిపోతుందని చెవులు కోరుకొంటున్నారు. ప్రవేట్ సెక్యూరిటీలో ఎంతమంది పనిచేస్తే అందరికీ ఒకే జీతం, ఒకే బాధ్యత, ఒకే క్రమశిక్షణ ఉంటుంది. కానీ అలా కాకుండా పెద్దసారు ఒక వ్యక్తికే ప్రాధాన్యత కల్పిస్తూ మిగతా వారిని చిన్నచూపు చూస్తున్నారని ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు ఆవేదన చెందుతున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,
అక్టోబర్ 30, డిడి9 వార్త

### ప్రవేట్ సెక్యూరిటీ లో వెట్టి చాకిరీ వ్యవస్థ..

గత 23 సంవత్సరాల నుండి సింగరేణి సంస్థకు ఎన్నో సేవలందించిన ప్రైవేట్ సెక్యూరిటీ వ్యవస్థ నేడు వెట్టిచాకిరి వ్యవస్థగా మారిపోయిందని పలు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు తాము పెంచి పెద్ద చేసిన సెక్యూరిటీ వ్యవస్థను నేడు కొందరు రాజకీయ పలుకుబడితో అడ్డగోలుగా వారి సొంతానికి వాడుకుంటున్నారని చర్చించుకుంటున్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ లో ఏ వ్యక్తిని పెట్టుకోవాలన్నా లక్షల్లో డబ్బులు వసూలు చేసిన సందర్భాలు లేకపోలేదు. ఎవరికి సెక్యూరిటీ టెండర్ వచ్చిన ఆ తర్వాత యూనిఫామ్ పేరుతో డిపాజిట్ పేరుతో లక్షల్లో దండుకుంటూ గతంలో పనిచేసిన అధికారులు అందరూ ఎంతగానో సంపాదించుకున్నారని వాదనలు లేకపోలేదు. ప్రస్తుతం కూడా అదే జరుగుతున్న ఈ మధ్యకాలంలో వచ్చిన అధికారికి అలాంటి ధన లాభం రాకపోవడంతోనే ఇటువంటి చేష్టలకు పాల్పడుతున్నాడని ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి టెండర్ నియమ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ సెక్యూరిటీ గార్డ్ గానే పనిచేయాలి. అలా కాకుండా సివిల్ డిపార్ట్మెంట్లో కొందరు పోలీస్ డిపార్ట్మెంట్లో డ్రైవర్లుగా కొందరు పనిచేస్తూ నిబంధనలను అతిక్రమించకుండా పనిచేసే వారిపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని వారు మండిపడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ఒకప్పుడు క్రమశిక్షణతో మెలిగిన సెక్యూరిటీ వ్యవస్థను మళ్ళీ క్రమశిక్షణలో పెట్టాలంటే అది ప్రస్తుతం ఉన్న అధికారులతో సాధ్యం అనేది కాదని సుస్పష్టమవుతుంది.

### హాస్యాస్పదంగా అధికారి తీరు..

సెక్యూరిటీ డిపార్ట్మెంట్ కు ప్రత్యక్షంగా పరోక్షంగా బాధ్యతలు చేపట్టాల్సిన అధికారి. కొందరు చెబుతున్న మాటలు వింటూ మిగతా వారిని శత్రువులుగా భావిస్తున్నారనేది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల వాదన. అరె ఓ సాంబ నువ్వు ఏది చెబితే అదేనంటూ ఆ వ్యక్తికి అంత ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నారో వారి ఉదాసీనతకే వదిలేస్తున్నప్పటికీ, ప్రవేట్ సెక్యూరిటీ గార్డులను టార్గెట్ చేసి సెక్యూరిటీ వ్యవస్థను, క్రమశిక్షణను దెబ్బతీసే విధంగా పెద్దసారు వ్యవహరిస్తున్నారని ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు చర్చించుకుంటున్నారు. రాత్రి డ్యూటీ లో ఎంత నిబద్ధతతో పనిచేసిన ఆయనకు చెప్పుడు మాటలు చెప్పి చెంచాగిరి చేస్తున్న వారి మాటలు విని అధికారి ఈ విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని కార్మిక సంఘాలు కూడా మండిపడుతున్నాయి. సింగరేణి సంబంధించిన అధికారి సింగరేణి కి సంబంధించిన ఎస్ అండ్ పీసీ సిబ్బందిని ఇంటెలిజెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని తప్పులు చేసే వారిపై అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి గానీ ఓ ప్రైవేట్ వ్యక్తి చెబుతున్న మాటలకు ఎలా స్పందిస్తారనే చర్చ బలంగా వినిపిస్తుంది. ఓ వ్యక్తి అధికారి కనుసైగల్లో పనిచేస్తున్న మాటలు విని ప్రైవేట్ గార్డును టార్గెట్ చేస్తే ఆ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ వ్యక్తిపై కేసు పెట్టడానికి సింగరేణి వాహనాన్ని దుర్వినియోగం చేసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లి బాధితుడి పై కేసు పెట్టాడు అంటే అధికారి తీరు ఎలా ఉందో తేటతెల్లమవుతుంది.

### కమిషన్ల మత్తులో అధికారులు..

రాజకీయ పలుకుబడి, అధికారుల వెన్నుదన్నులు ఉండడంతో కొందరు అధికారులు ఎక్కడ కమిషన్లు వస్తాయనే ఆలోచన చేస్తూ కొన్ని పదవులను కేటాయించుకొని పైరవీలు చేస్తున్నారని తెలుస్తోంది. ఆ విధంగానే ప్రైవేట్ సెక్యూరిటీ అధికారిగా గతంలో పనిచేసిన ఓ వ్యక్తి కొన్ని సంవత్సరాల పాటు తనకు ప్రమోషన్ వచ్చిన దాన్ని పక్కకు పెట్టి మరి అదే పదవిలో కొనసాగారు. దీన్ని బట్టి ఆలోచిస్తే ఆ సెక్యూరిటీ వ్యవస్థలో అవినీతి జరుగుతుందా.!
లేక ఏసి రూముల్లో కూర్చుని ఇస్త్రీ చొక్కా నలగకుండా కమాండింగ్ చేయొచ్చు అనే ఉద్దేశంతోనే ఈ పదవి కోసం పాకలాడుతున్నారని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ఓ ప్రైవేటు వ్యక్తి చేతిలో ఓ పెద్ద సారు కీలుబొమ్మగా మారాడనే విషయం ఎస్ అండ్ పీసీ వ్యవస్థను హాస్యాస్పదం చేస్తుంది.



# విద్యార్థుల భద్రత దృష్ట్యా బస్సులకు తనిఖీలు : నిజామాబాద్ సీపీ ఆదేశం




**నిజామాబాద్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

నిజామాబాద్ జిల్లాలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, స్కూల్, ప్రైవేట్ బస్సులను తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు గురువారం ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమం జరిగింది. పోలీస్ శాఖ మరియు మోటార్ వాహనాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో బస్సులను వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్స్ వివరాలు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు నమోదు చేసి, సంబంధిత డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు విద్యార్థుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ తనిఖీలు కొనసాగుతాయని కమిషనరేట్ అధికారులు వెల్లడించారు

# మొంథా తుఫాన్ నేపథ్యంలో గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం ఐటీడీఏ పీఓ రాహుల్



**భద్రాచలం, అక్టోబర్ 30 (డిడి 9 వార్త):**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్నందున, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినుల భద్రత పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో హెచ్ఎంలు వార్డెన్లను ఆదేశించారు. గిరిజన గ్రామాలలో చెరువులు, కాలువలు పొంగి వరద నీరు చేరే అవకాశం ఉన్నందున, వరద తాకిడికి గురయ్యే పాఠశాలల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలు బయటకు వెళ్లకుండా, పాడుబడ్డ భవనాల వైపు పోకుండా చూడాలన్నారు. వర్షం సమయంలో విద్యుత్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, మారుమూల గిరిజన గ్రామాల్లోని ఇన్‌స్టిట్యూషన్‌లలో విద్యార్థుల పరిరక్షణ అత్యంత జాగ్రత్తగా చూడాలని, ప్రతిరోజూ శుభ్రత పాటించాలని కోరారు. రాత్రిపూట పిల్లలు బయటకు రాకుండా, వేడిగా ఉన్నప్పుడే ఆహారం అందించాలని తెలిపారు. పొంగుతున్న వాగులు, నీటి కుంటల వద్దకు సెల్ఫీల కోసం పిల్లలు వెళ్లే ప్రమాదం ఉన్నందున ఆ ప్రాంతాలకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. పిల్లలు వర్షంలో తడవకుండా, అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచుకుని, సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ఆదివాసీ గ్రామాల్లోని ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని, హెచ్ఎం, వార్డెన్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది స్థానికంగా ఉండి చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని రాహుల్ ఆదేశించారు. భవనాలు కూలిపోయే స్థితికి వస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, పిల్లలకు కాచి చల్లార్చిన గోరువెచ్చని నీరు అందించాలని ఆయన స్పష్టం చేశారు.





# పారిశుద్ధ్య పనులపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి

- **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ**
- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**
- **పారిశుద్ధ్య పనుల తీరు పరిశీలన**
- **మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరు పై ఆరా**
- **జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి,30అక్టోబర్(డిడి9 వార్త) :**

వర్షాలు కారణంగా పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు ప్రభావితమవుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో రాజంపేట పారిశుద్ధ్య పనుల తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మురుగు నీటి పారుదల, చెత్త సేకరణ, రోడ్ల శుభ్రత వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నీటి నిల్వలు లేకుండా చూడాలని, చెత్తను సమయానికి తరలించడంతో పాటు, శానిటేషన్ వర్కర్లు పర్యవేక్షణలో ఉండేలా చూడాలని సూచించారు.వర్షాకాలంలో వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పారిశుద్ధ్యం అత్యంత ప్రాధాన్యత కలిగినదని అధికారులు, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరును పరిశీలించారు. అనంతరం రాజంపేట లో లబ్దిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల పురోగతిని పరిశీలించి, మాట్లాడుతూ నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని ,త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేల లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, మార్కౌవుట్ అయిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని వంద శాతం మార్కౌవుట్ పనులు పూర్తి చేయాలని, బేస్ మెంట్, రూఫ్ , స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మగృహ నిర్మాణాలు పరిశీలిస్తూ లబ్ధిదారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినప్పటికీ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ప్రోత్సహించి, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. తదుపరి సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి ఇంటి నిర్మాణం భూమిపూజ లో పాల్గొన్నారు. కమిటీ సభ్యులతో సమావేశమై, ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఇంకా అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసిన పక్షంలో వారికి కూడా శాంక్షన్ మంజూరు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో ఫైనాన్షియల్ గా ఇబ్బందులు తలెత్తితే ఐకెపి ద్వారా మహిళా సంఘాల ద్వారా బ్యాంక్ రుణాలు ఇప్పించి లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మదన్మోహన్ , పి.డి. హౌసింగ్ శ్రీ జైపాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి , డిప్యూటీ తహశీల్దార్, ఆర్.ఐలు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# కాళేశ్వరం వద్ద పెరుగుతున్న గోదావరి

**కాటారం అక్టోబర్ (డి డి 9 వార్త )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి నది పెరుగుతూ వస్తుంది. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి నది 4.79 క్యూసెక్కులుగా పారుతూ 6.78 మీటర్ల ఎత్తులో లక్ష్మీ బ్యారేజ్ వైపు వెళుతున్నాయి.లక్ష్మీ బ్యారేజ్ లో 85 గేట్లు ఎత్తి వచ్చిన నీరును వచ్చినట్టు దిగకు వెళ్తున్నారు .

# సింగరేణి ఆర్జీ 3 ఏఎల్పీ గనిలో గాలి సరిపడక కార్మికుడి అస్వస్థత

- **రక్షణ చర్యలు లేకపోవడంపై కార్మికుల ఆగ్రహం**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

అర్జీIII ఏఎల్పీ డివిజన్‌లోని అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ (ఏఎల్పీ) లో గురువారం జరిగిన ఘటన కలకలం రేపింది. ఫ్రీ షిఫ్ట్‌లో 86 లెవెల్ వద్ద పనిచేస్తున్న తోట రవి అనే సపోర్ట్‌మెన్, వెంటిలేషన్ సరిగా లేకపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.

సహచర కార్మికులు గమనించి వెంటనే అధికారులకు సమాచారం అందించారు. అనంతరం అతన్ని సర్ఫేస్‌కు తరలించి, అక్కడి నుంచి అంబులెన్స్‌లో సెంటినరీ కాలనీలోని డిస్పెన్సరీకి తీసుకెళ్లారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించి, పరిస్థితి విషమంగా ఉండడంతో గోదావరిఖనంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



ఈ ఘటనపై తోటి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గనిలో వెంటిలేషన్ సరిగా లేకపోవడం, కనీస రక్షణ చర్యలు చేపట్టకుండా విధులకు ఒత్తిడి చేయడం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది, అని వారు ఆరోపించారు. ఇదే విషయాన్ని ప్రశ్నిస్తే అధికారుల నుంచి కక్ష సాధింపు చర్యలు ఎదుర్కోవాల్సి వస్తోంది అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పత్తాకు లేని పంచాయతీ కార్యదర్శి









- **బిక్కుబిక్కుమంటున్నా గ్రామస్తులు**
- **ఎవరికి చెప్పాలో కూడా తెలియని ప్రజలు**
- **నేను ఇన్చార్జిగా వచ్చాను అంటూ నాకేం తెలియదు అంటున్న సాంబమూర్తి**
- **వీధిలైట్లు లేక చీకటి కోణంలో బుచ్చంపేట గ్రామం**
- **అయ్యో బాబోయ్ ఆ పంచాయతీ సెక్రెటరీ మాకొద్దు**

**మంగపేట అక్టోబర్ 30 డిడి 9వార్త**

మండలంలోని బుచ్చంపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శి పత్తాకు లేకపోవడంతో గ్రామంలోని సమస్యలు రోజుకు రోజుకు తలెత్తుతున్నాయి వీధి లైట్లు లేక రోడ్లమీద చెత్త పేరుకుపోయి ఉంటున్నాయి నల్లాలకు ట్యాపులు బిగించకపోవడంతో వృధాగా నీరు రోడ్ల మీదకు చేరి బురద మాయమైపోతుంది ఆ బురద నీటిలో నుంచి మళ్లీ పైపు లైన్ లోకి వెళ్లి మురికి నీళ్లు తాగుతున్నాము మరియు పురుగులు కూడా వస్తున్నాయని గ్రామస్తులు చెప్పడం జరిగింది గ్రామస్తుల బాధలు చెప్పుకుందామంటే పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నటువంటి సాంబమూర్తి అందుబాటులో ఉండకపోవడంతో సిబ్బంది తో మాట్లాడితే ఆ సిబ్బంది సమాధానం ఇవ్వకపోవడంతో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు గతంలోఎంపీడీవో ఆఫీసుకు వెళ్లి చెబుదామంటే అక్కడ కూడా మా సమస్యలు పరిష్కరించడానికి అప్లికేషన్ ఇవ్వండి అని ఎంపీడీవో చెప్పడంతో అప్లికేషన్ ఇచ్చినా కూడా సమస్యలు ఇంతవరకు పరిష్కారం కాకపోవడంతో ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లడం కూడా గ్రామస్తులు మానేశారు గతంలో పంచాయతీ సెక్రటరీగా పని చేసిన సుదర్శన్ చాలా బాగా పనిచేశాడని గ్రామస్తులు చెబుతున్నారు కానీ గత 6 నెలల నుండి బుచ్చంపేట గ్రామానికి ఇన్చార్జిగా వచ్చినటువంటి సాంబమూర్తి కనీసం గ్రామంలో తిరగకుండా తను ఇష్టం వచ్చినట్టు చేస్తూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అన్నట్టుగా ప్రజలను ఇబ్బంది పెడుతూ తను డ్యూటీకి కూడా రాక పోవడమే కాకుండా ఫోన్ చేసినా కూడా లిఫ్ట్ చేయట్లేదని గ్రామస్తులు చెబుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి మట్టి రోడ్ల పైన వర్షం పడ్డప్పుడు బురద ఏర్పడి ఉంటుంది కనీసం ఆ బురద పైన బ్లీచింగ్ పౌడర్ కూడా 6 నెలలకు ఒకసారి మాత్రమే చేయడం జరుగుతుంది . ఇదేంటి అనే సిబ్బందిని అడిగితే మాకు మా సారు ఇట్లనే చేయమన్నాడు మేము ఇట్లనే చేస్తామని వాళ్ళు చెప్పడంతో పంచాయతీ కార్యదర్శి కి ఫోన్ చేయడంతో సాంబమూర్తి ఫోన్ ఎత్తడు దాంతో గ్రామంలో ఉన్న గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు రాత్రి వేళల్లో రోడ్లపై నడవాలంటే భయం గుప్పెట్లో పెట్టుకొని నడవల్సిన పరిస్థితి గ్రామంలో ఉంటుంది గ్రామంలో ఉన్నటువంటి వీధిలైట్లు కూడా వస్తలేవని పలుమార్లు చెప్పినా కూడా సాంబమూర్తి పట్టించుకోవడం లేదు అదేంటి అని ప్రశ్నిస్తే మాకు ప్రభుత్వం నుంచి జీతాలు వస్తలేవు అంటూ పంచాయతీ కార్యదర్శి చెప్పడం జరుగుతుంది ఇన్చార్జిగా పనిచేస్తున్న సాంబమూర్తిని వెంటనే తీసివేసి మా గ్రామానికి రెగ్యులర్ గా వచ్చే పంచాయతీ సెక్రెటరీ నియమించాలని గ్రామస్తులు అధికారులకి విన్నవించుకున్నారు.



## ఓటరు జాబితా పకడ్బందీగా తయారీ చేయాలి ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**బూర్గంపాడు అక్టోబర్ 30 డిడి9 వార్త**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటరు జాబితా తయారీలో ఎటువంటి తప్పులు లేకుండా చాలా పకడ్బందీగా వ్యవహరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్, కేటగిరీల వారీగా 'ఏ' నిబి.ఎల్.ఓ ఈయాప్‌కు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేషన్ కార్యాచరణలో పురోగతి ఉండాలని ఆదేశించారు. 2002 నాటి ఎస్ఐఆర్‌తో 2025 స్పెషల్ సమ్మర్ రివిజన్ ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగవంతం చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణ కంటే ముందు, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఐఆర్ డేటాతో సరి చూసుకోవాలని పీఓ స్పష్టం చేశారు. ఈ రెండు జాబితాలలో కామన్‌గా ఉండే పేర్లు మినహాయించి, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తప్పనిసరిగా ధ్రువీకరించాలని అన్నారు. ఈ శనివారంలోగా పూర్తిస్థాయిలో ఓటర్ జాబితా మ్యాపింగ్ పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రసాద్, ఆర్ఐ నరసింహారావు, వీర్రాజు, జిపిఓ శ్రీనివాస్ మరియు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టి నుండి తొలగించాలి

- **చైతన్య ర్యాలీ లో ఆదివాసీ యువకులు**

**వాజేడు, అక్టోబర్ 30న(డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో ఆదివాసి యువకులు లంబాడీలను ఎస్టి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఆదివాసీ సంఘాల జాక్ చైర్మన్ దబ్బకట్ల సుమన్ మాట్లాడుతూ — లంబాడీలు ఇతర రాష్ట్రాల్లో ఎస్సి , బీసి , ఓసి కేటగిరీలలో లబ్ధులు పొందుతూ, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రం ఎస్టి హక్కులను ఆక్రమించి, ఆదివాసీలకు లభించాల్సిన హక్కులు, రిజర్వేషన్లు దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఆదివాసీ యువతలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని, నవంబర్ 3న ఏటూరునాగారం ఐటీడీఏ వద్ద జరిగే ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, ఆదివాసీ సంక్షేమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బోదె బోయిన సురేష్, తల్లడి నానబాబు, జెజ్జరి తరుణ్, నల్లబోయిన రవీందర్, శాంతోష్, కారం నాగేశ్వరరావు, వాసం నానజీ, బోదెబోయిన సాయి మనోహర్ తదితర ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# బోధన్‌లో ప్రైవేట్ పాఠశాలల యుడైస్ సమీక్షా సమావేశం

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

బోధన్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల యునైటెడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ఇన్చార్జిలతో సమీక్షా సమావేశం బోధన్ మండల విద్యావనం కేంద్రంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల విద్యాధికారి నాగయ్య అధ్యక్షత వహించి, యుడైస్ ప్రొఫైల్‌ను సమగ్రంగా మరియు కచ్చితంగా పూర్తి చేయవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "ప్రతి పాఠశాల తమ యుడైస్ ప్రొఫైల్‌లో అన్ని విభాగాలలోని అంశాలను పూర్తిగా అప్‌డేట్ చేయాలని తెలిపారు. పాఠశాల స్థాయి సమాచారాన్ని కచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి సమగ్ర విద్యా గణాంకాలు అందుతాయని, అందుకే యుడైస్ డేటా సమగ్రత చాలా ముఖ్యమైనదని స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల ప్రతి విద్యార్థికి అకాడమిక్ పర్ఫార్మెన్స్ అప్రైసల్ రిపోర్ట్ (అపార్) ఐడీలు తప్పనిసరిగా సృష్టించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా, రిసోర్స్ పర్సన్ ప్రవీణ్ యుడైస్ ప్రొఫైల్ ఫీల్డ్‌ల పూర్తి విధానం గురించి ఇన్చార్జిలకు సవివరంగా శిక్షణ అందించారు. ఈ



కార్యక్రమంలో ఎం.ఐ.ఎస్. నగేష్, సి.ఆర్.పి.లు విజయ్, యూసుఫ్, విజయ, దేవానంద్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం సహించం: కలెక్టర్ హెచ్చరిక

- **రెంజల్ ఏవోకు షోకాజ్ నోటీసు!**

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 30(డిడి9 వార్త)**

: ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యంపై కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల అలసత్వం వహించినందుకుగాను రెంజల్ మండల వ్యవసాయ అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. నవీపేట మండలం అభంగపట్నం, తడ్ గాం, మరియు రెంజల్ మండలం వీరన్నగుట్ట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం సందర్శించారు. వీరన్నగుట్ట



కొనుగోలు కేంద్రంలో, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు కాకుండా వేరే మిల్లుకు తరలించడాన్ని కలెక్టర్ తప్పుపట్టారు. ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకోకపోవడం, ట్యాబ్ ఎంట్రీలు చేయడంలో జాప్యం వంటి లోపాలను గుర్తించారు. రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలలో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. తుపాను ప్రభావంతో వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, 17 శాతం లోబడి తేమ శాతం ఉన్నధాన్యాన్నివెంటనే తూకం జరిపించి, మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించడానికి టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యాన్ని ఎత్తైన ఖాళీ ప్రదేశాలలో ఆరబెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన బిల్లు మొత్తాలతో పాటు బోనస్ ను కూడా ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలలో జమ చేస్తున్నామని తెలిపారు. తహసిల్దార్లు, వ్యవసాయ అధికారులు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, నిర్వహణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# గిరిజన సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

- **నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: ఐటీడీఏ డిడి అశోక్**

**భద్రాచలం, అక్టోబర్ 30 (డిడి9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అన్ని వసతి సౌకర్యాలు కల్పించి, వారి విద్యకు భంగం కలగకుండా చూడవలసిన బాధ్యత సంక్షేమ అధికారులపై ఉందని ఐటీడీఏ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ స్పష్టం చేశారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఆదేశాల మేరకు గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల సంక్షేమ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరంలో



కల్పించాల్సిన సౌకర్యాలు, వసతి గృహాల మరమ్మత్తులు, డైట్ చార్జీల వినియోగం వంటి అంశాలపై ఆయన సమీక్షించారు. హాస్టల్ మరమ్మత్తులకు, విద్యార్థుల డైట్ చార్జీలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. సంక్షేమ అధికారులు విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ పాస్పోర్ట్ స్కాలర్షిప్ ఆన్లైన్ చేసుకునేలా చూడాలన్నారు. అలాగే, పెరిగిన డైట్ చార్జీల నేపథ్యంలో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం సమయానుకూలంగా ఆహారం అందించాలని ఆదేశించారు. సంక్షేమ అధికారులు ప్రతిరోజు విద్యార్థుల హాజరు నమోదు చేయాలని, వసతి గృహాల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని గట్టిగా హెచ్చరించారు. అధికారుల ఆదేశాలు పాటించని వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వసతి గృహానికి ఏమైనా రిపేర్లు ఉంటే, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులను సంప్రదించి, నాణ్యతతో కూడిన మరమ్మత్తులు పూర్తి చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, ఇల్లందు ఏ టి డి వోలు చంద్రమోహన్, భారతీదేవి తదితరులు పాల్గొన్నారు

# బూర్గంపాడు సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

- **గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ చూపండి - సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ**

**బూర్గంపాడు, అక్టోబర్ 30 (డిడి9 వార్త)**

అకాల వర్షాల నేపథ్యంలో మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే కుటుంబాలకు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ఠ డాక్టర్లను ఆదేశించారు. గురువారం నాడు ఆయన బూర్గంపాడు సీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సీహెచ్‌సీ పరిధిలోని గిరిజన గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ ఫీవర్లు ప్రబలే అవకాశం ఉన్నందున, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి




విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ఉంటూ, సరైన వైద్య చికిత్సలు, మందులు అందించాలని చెప్పారు.

గర్భిణీ స్త్రీల నమోదు పెంచాలని, వారికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి పరిసరాల శుభ్రత, నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మురికి నీటిలో దోమలు ప్రబలడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, సీహెచ్‌సీలలో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకుని, మరణాలు సంభవించకుండా చూడాలని ఉద్ఘాటించారు. ఆసుపత్రి ఆవరణ, టాయిలెట్లు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని సూచించారు.

చివరిగా, సబ్ కలెక్టర్ స్వయంగా బ్లడ్ టెస్ట్ చేయించుకుని, దానికి సంబంధించిన రిపోర్టులు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ పర్యవేక్షకుడు ముక్కంటి ఈశ్వరరావు, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అనిత, డాక్టర్ అమరేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు




# భద్రాచలం లో 24.9 కిలోల గంజాయి పట్టివేత!

- **కారు స్వాధీనం; స్మగ్లర్ రిమాండ్‌కు తరలింపు**

**భద్రాచలం అక్టోబర్ 30 (డిడి9 వార్త )**

భద్రాచలంకూనవరం ప్రధాన రహదారిపై ఉన్న ఆర్టీఏ చెక్‌పోస్ట్ వద్ద ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన విస్తృత తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు, అధికారులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో, మహమ్మద్ హుస్సేన్ అనే వ్యక్తి ప్రయాణిస్తున్న కారును ఆపి తనిఖీ చేయగా, అందులో 24.9 కిలోల గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. ఈ గంజాయిని రహస్యంగా, అక్రమంగా తరలిస్తున్నట్టు అధికారులు ధృవీకరించారు.


ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు తక్షణమే ఆ గంజాయిని, రవాణాకు ఉపయోగించిన కారును, ఒక మొబైల్ ఫోనును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు మహమ్మద్ హుస్సేన్‌పై అక్రమ గంజాయి రవాణా కింద కేసు నమోదు చేశారు. అనంతరం, అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు వెల్లడించారు. అక్రమ రవాణాపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలి : బోధన్ సబ్ కలెక్టర్

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా, రైతులకు సకాలంలో చెల్లింపులు అందేలా చూడాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధికారులకు సూచించారు. బోధన్ మండలం పెంటకాలన్ గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం వద్ద ఉన్న రైతులతో నేరుగా మాట్లాడి ధాన్యం సేకరణ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 127 లారీలలో ధాన్యాన్ని మిల్లులకు తరలించి, ధాన్యాన్ని మిల్లుల వద్ద విజయవంతంగా అన్‌లోడ్ చేసినట్లు, రైతులకు చెల్లింపులు జరపడానికి సంబంధించిన 113 బిల్లులు ఓపిఎంఎస్ లో నమోదు చేయడం జరిగిందని నిర్వాహకులు సబ్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తరలించే ప్రతి లారీకి ట్రక్ షీట్ను తప్పనిసరిగా జారీ చేయాలని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి అయిన వెంటనే, సమయానికి ధృవీకరణలు మరియు రైతు బిల్లుల అప్‌లోడ్ వేగంగా జరిగేలా రైస్ మిల్లులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.



## హల్దీ వేడుకకు హాజరైన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

**మంగపేట, అక్టోబర్ 30 డీడీ 9వార్త**

రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లాయూత్ నాయకుడు అనిల్ కి హల్దీ వేడుకలో హాజరై, ఆశీస్సులు అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతా తన జీవితంలో కొత్త అధ్యాయం ఆరంభిస్తున్న ఈ సుందర క్షణంలో ఆశీస్సులు అందజేయడం ఎంతో ఆనందంగా అనిపించింది ఇలాగే జీవితాంతం సంతోషం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండిన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు జగదీష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు కర్రి శ్యాంబాబు యడ్లపల్లి నర్సింహా రావు రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు, గుండారాపు రమేష్ , కర్రీ శ్రీను, మంచర్ల నాగేందర్, సురేష్,,గందం కిషోర్,ఓదెలు సుధీర్,బొడ ప్రసాద్, కొమరం చంటి, రాకేష్, నాగ, సోషల్ మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, కొమరం సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన శ్రీ సిద్దేశ్వర శివాలయం

- **శివాలయ పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు – అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం శ్రీరాంపూర్ గ్రామంలోని శ్రీ భవానీ సహిత సిద్దేశ్వర శివాలయం బుధవారం కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా నీటిలో మునిగిపోయింది. మల్లయ్య కుంట చెరువులోని నీరు శివాలయ ఆవరణంలోకి, పరిసర ఇళ్లలోకి, రహదారులపైకి చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు పూజల కోసం ఆలయానికి చేరడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అర్చకుడు సహా ప్రజలు పరిస్థితిపై ఆవేదన




వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా మా సమస్య మాత్రం మారలేదు, కనీసం అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అని వారు వాపోయారు. గ్రామస్థుల ప్రకారం, అతి స్వల్ప వర్షానికే మల్లయ్య కుంట నిండిపోతుంది, నీరు శివాలయానికి, పరిసర ఇళ్లకు చేరిపోవడం సహజంగా మారింది. ఈ సమస్య గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ, ఎవరూ దానిపై చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. మల్లయ్య కుంట నుండి నీలకంఠ చెరువుకు కలిపే ప్రధాన కాలువ పూర్తిగా పిచ్చి మొక్కలతో మూసుకుపోవడం, చెరువు చుట్టూ మట్టితో నింపివేయడం వల్ల నీటి ప్రవాహం ఆగిపోవడం కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందని వారు తెలిపారు. కాలువ శుభ్రపరిచే పని, రహదారి మరమ్మతులు చేయకపోతే ఈ సమస్య శాశ్వతం కాదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలి" అని గ్రామస్థులు కోరుతున్నారు. శివాలయం వీధి ప్రధాన రహదారి కావడంతో ప్రజలు, వాహనదారులు, భక్తులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనిఖీ

- **చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

సింగరేణి ఏరియా హాస్పిటల్ రామగుండంలో వైద్య సేవల నాణ్యతను పరిశీలించేందుకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ (కొత్తగూడెం) గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లోని సీటీ స్కాన్, ఎక్స్‌రే, బ్లడ్ బ్యాంక్, ల్యాబ్, కేత్ ల్యాబ్, వివిధ వార్డులను ఆయన పరిశీలించారు. ఇటీవల దీపావళి రోజున గర్భిణీ స్త్రీ ప్రియాంక గర్భస్థ శిశువు గర్భంలోనే మృతి చెందిన ఘటనపై విచారణ జరిపి, డాక్టర్లు, స్టాఫ్ నర్సులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. హాస్పిటల్ క్యాంటీన్, కిచెన్ ప్రాంతాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పేషెంట్లకు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని



క్యాంటీన్ ఇన్‌చార్జ్‌లకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డాక్టర్లు రోజుకు 1500 మంది ఔట్ పేషెంట్లు రావడం వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను వివరించారు. దీనిపై స్పందించిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, హాస్పిటల్‌లో అదనంగా డాక్టర్లను నియమించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడబడుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. అంబికా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ప్రసన్నకుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ రమేష్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ బి. శ్రీనివాస్, డాక్టర్ ఇందిరా, డాక్టర్ స్రవంతి, డాక్టర్ సబిత, మ్యాట్రన్ నిర్మల కుమారి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జీదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తనిఖీ అనంతరం స్టాఫ్ నర్సులు తమ సమస్యలను, హాస్పిటల్‌లో ఉన్న లోపాలను డాక్టర్ రాజ్ కుమార్ గారికి వివరించారు.





## తడిసిన వడ్లను ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

కొనుగోలు ఆలస్యమై వర్షాల వలన తడిసిన, మొలకలు వచ్చిన మరియు రంగు మారిన వడ్లను ఎటువంటి కోతలు లేకుండా ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వర్షాల వలన తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నప్పటికీ కొనుగోలు ప్రారంభం కాలేదని, ఈలోపు అకాల వర్షాల కారణంగా ధాన్యం పూర్తిగా తడిసిపోయి, మొలకలు వచ్చి, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. పండించిన పంటను అమ్మకానికి తీసుకువచ్చి వర్షాల వలన అది నాశనం అవ్వడం రైతులపై మరొక భారం. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కూడా ఎటువంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి, అని మనోహర్ రెడ్డి డిమాండ్



చేశారు. అలాగే గత యాసంగి, ప్రస్తుత వానాకాలంలో సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ అకాల వర్షాల ప్రభావంతో రైతులు పత్తి, వరి, కూరగాయల వంటి అన్ని పంటల్లో భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా అన్ని పంటలను కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. పత్తి పంట విషయంలో తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, పత్తి చేన్లు ఎర్రబడిపోయి ఎకరాకు రెండు క్వింటాల ఉత్పత్తి కూడా రాని పరిస్థితి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి రైతు బిడ్డ గనుక రైతుల బాధలు అర్థం చేసుకుని వెంటనే సహాయ చర్యలు తీసుకోవాలి, అని ఆయన బిఆర్ఎస్ తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్‌లు జూపల్లి సందీప్‌రావు, మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, బోయిని రాజమల్లు, సూర శ్యామ్, తిప్పరపు దయాకర్, క్యాదసి చంద్రమౌళి, తాళ్లపెల్లి మనోజ్ గౌడ్, గొడుగుల సతీష్, శీలం శంకర్, కొయ్యడ అరుణ్, శ్రవణ్, రాజు, సంపత్, కర్రే కుమార్, గరిగంటి కుమార్, సర్వర్, గొట్టం మహేష్, కాంపెల్లి రాజు, సరేష్, అసంపెల్లి శంకర్ పాల్గొన్నారు.

# ఏఐటియుసి కృషికి ఫలితం

- **అండర్‌గ్రౌండ్ అన్‌ఫిట్ మైనర్స్ కు సర్ఫేస్ జాబ్స్!**
- **సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ – నవంబర్ 30లోపు దరఖాస్తులు**
- **కోరిమి రాజ్‌కుమార్ వెల్లడి**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

సింగరేణి కంపెనీలో అనారోగ్యం కారణంగా మెడికల్ అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్‌లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం ఏఐటియుసి (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) కృషి వల్ల సాధ్యమైందని ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్‌కుమార్ తెలిపారు.

మార్చి 2018–జూలై 2025 మధ్య మెడికల్ బోర్డు అన్‌ఫిట్‌లకు అవకాశం మార్చి 2018 నుండి జూలై 2025 వరకు కార్పొరేట్ మెడికల్ బోర్డులో అన్‌ఫిట్‌గా తేలిన ఉద్యోగులకు, సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్ లేదా జనరల్ అసిస్టెంట్ పోస్టుల్లో సూటబుల్ జాబ్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం నవంబర్ 30లోపు దరఖాస్తులు చేసుకోవచ్చని యాజమాన్యం ప్రకటించింది.

**ఏఐటియుసి పోరాట ఫలితం**

రాజ్‌కుమార్ మాట్లాడుతూ... గతంలో ఏఐటియుసి హయాంలో అనారోగ్యంతో అన్‌ఫిట్ అయిన ఉద్యోగులకు సర్ఫేస్‌లో ఉద్యోగాలు ఇచ్చేవారు. కానీ 2018లో ఆ విధానం నిలిపివేయడంతో అనేక మంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్‌లు మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం కార్మిక వ్యతిరేక ధోరణి కారణంగానే ఇది జరిగిందని,



అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఏఐటియుసి 2023 గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ఈ సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకునే క్రమంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి డైరెక్టర్ (పర్సనల్) స్థాయి సమావేశం (నవంబర్ 28, 2024) మరియు సిఎండి స్థాయి సమావేశం (మార్చి 7, 2025)లో ఒప్పందం అమలుకు కృషి చేశామని రాజ్‌కుమార్ తెలిపారు. ఈ క్రమంలో యాజమాన్యం కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇచ్చిందని, ఆ నివేదిక ఆధారంగా గురువారం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పారు. ఇది ఏఐటియుసి సాధించిన మరో విజయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం, అని రాజ్‌కుమార్ తెలిపారు. ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలపై కృషి కొనసాగుతుంది కొన్ని సంఘాలు ఏఐటియుసిని విమర్శిస్తూ కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నాయి. కానీ మేము సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి కొనసాగిస్తాం,అని ఆయన స్పష్టం చేశారు.



# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

- **రొంపికుంట పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగింపు**
- **కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం .తిరుపతి ని విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారిది సొసైటీ అవుట్సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలంలో రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ చేసిన కలెక్టర్ అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టెర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని ఎటువంటి అక్రమాలకు పాల్పడిన అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో పంచాయతీ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నవంబర్ 3 నుంచి నవంబర్ 11 వరకు పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండ వద్దని ఆ రీతిలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలులేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీఓలు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం

- **పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భిక్షాటన**
- **ఫీజు బకాయిల విడుదలపై ప్రభుత్వం నిర్లక్ష్యం సిగ్గుచేటు – ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**




రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా విమర్శించింది. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలంటూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గురువారం విద్యార్థులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ...

ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మంది విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయి. ప్రైవేట్ కళాశాలలు ఫీజు బకాయిలు ఇవ్వకపోవడంతో తరచుగా కళాశాలలు మూతపడుతున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు.

మూడు విద్యా సంవత్సరాలుగా రూ.8,500 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం కనీసం ఇప్పటికే మంజూరు చేసిన టోకెన్లను అయినా విడుదల చేయాలి. కానీ సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నప్పటికీ చలనం కనపడడం లేదు. గతంలో డిగ్రీ కళాశాలలు ఫీజు బకాయిల కారణంగా సెమిస్టర్ పరీక్షలను బహిష్కరించగా, ప్రభుత్వం హామీ ఇచ్చి పరీక్షలు నిర్వహించాయి. కానీ ఇప్పటికీ ఫీజు విడుదల కాలేదు. ఫలితంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్లు పొందేందుకు డబ్బులు కట్టి తీసుకోవాల్సి వస్తోంది అన్నారు.

ఇప్పుడిప్పుడే ఇంజినీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి. కానీ ప్రభుత్వం స్పందించకపోతే నవంబర్ 3 నుండి కళాశాలలు నిరవధిక బంద్ చేయాలని యాజమాన్యాలు నిర్ణయించాయి. దీంతో విద్యార్థుల చదువులు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ప్రభుత్వం తక్షణమే కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఐక్యం చేసి మిలిటెంట్ ఉద్యమాలు చేపడుతుంది అని రేణుకుంట్ల ప్రీతం హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, గుండేటి తరుణ్, లచ్చేటి అభి, నస్పూరి వర్షిత్, ధరణి అరుణ్, వేముర్ల వివేక్ తదితరులు పాల్గొన్నారు.






# రైతుల కష్టాల్లో అండగా ఉంటాం

- **తడిసిన పంటలను పరిశీలించిన మనాలి రాజ్ ఠాకూర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ గురువారం అంతర్గం మండలం లోని మద్దిరాల గ్రామంలో పర్యటించారు.

నిన్న కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన వడ్ల పంటలను పరిశీలించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, రైతుల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ రాజ్ ఠాకూర్ అండగా ఉంటారని ఆమె హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన సహాయం అందించేందుకు తాము కృషి చేస్తామని మనాలి రాజ్ ఠాకూర్ తెలిపారు.

# ఉద్దీపకం వర్క్ బుక్'తో గిరిజన చిన్నారుల విద్యలో పురోగతి: ఐటీడీఏ పీఓ బి. రాహుల్

- **ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
- **అశ్వాపురంలో జీపీఎస్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ.**

**అశ్వాపురం, అక్టోబర్ 30 (డిడి9 వార్త)**

గిరిజన ప్రాంతాలలోని చిన్నారుల విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'ఉద్దీపకం వర్క్ బుక్' మంచి ఫలితాలు ఇస్తోందని, దీనిద్వారా విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంతృప్తి వ్యక్తం చేశారు.

గురువారం నాడు ఆయన అశ్వాపురం మండలంలోని కోరం వారి గూడెం, రామవరం గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ (గురుకుల ప్రాథమిక పాఠశాల)లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ స్వయంగా ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి, పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, తల్లిదండ్రుల పేర్లు రాయించారు. అలాగే, పిల్లలు అడిగిన పదాలన్నింటినీ బోర్డుపై రాసి వారికి అర్థమయ్యేలా బోధించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీపీఎస్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యాభ్యాసం పునాది స్థాయి నుండే పటిష్టంగా ఉండాలనే లక్ష్యంతో 'ఉద్దీపకం వర్క్ బుక్'ను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. పిల్లలు ఈ వర్క్ బుక్‌లోని పదాలు, కూడికలు, తీసివేతలు, ఇతర వస్తువుల పేర్లను చాలావరకు అర్థం చేసుకుని రాయగలుగుతున్నారని అన్నారు. అయితే, ముఖ్యంగా ఇంగ్లీషులోని పదాలు, అక్షరమాల విషయంలో కొన్ని తప్పులు రాస్తున్నారని గమనించిన ఆయన, దీనిపై ఉపాధ్యాయులు





ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా నేర్పించాలని సూచించారు. సంబంధిత ఎస్‌సీఆర్‌పీ (సెక్టార్ కోఆర్డినేటర్/రీసోర్స్ పర్సన్)ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉపాధ్యాయులు వర్క్ బుక్‌లోని అంశాలను విద్యార్థులకు ఏ విధంగా బోధిస్తున్నారో నిరంతరం గమనించాలని ఆదేశించారు. 'ఉద్దీపకం వర్క్ బుక్2' కూడా ప్రతి జీపీఎస్ పాఠశాలకు పంపిణీ చేయబడిందని గుర్తుచేస్తూ, ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు, గణితానికి సంబంధించిన ఈ వర్క్ బుక్‌లోని అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, పిల్లలందరూ చదవడం, రాయడం వచ్చేలా చూడాలని పీఓ రాహుల్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి 'ఉద్దీపకం వర్క్ బుక్2' నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో ప్రతి అంశం తెలిసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీ గాంధీ, ఉపాధ్యాయులు సాయం కృష్ణయ్య, శోభన్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల వేడుకలు

- **కార్మిక వర్గ ఐక్యతతో పోరాటాలను బలపరచాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ పిలుపు**

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

భారతదేశ కార్మిక వర్గ పోరాటాలకు ప్రతినిధ్యం వహిస్తూ ఏర్పడిన దేశంలోనే మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) 1920 అక్టోబర్ 31న స్థాపించబడింది. 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్, బాల గంగాధర్ తిలక్, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, వి.వి.గిరి లతో పాటు కమ్యూనిస్టు కార్మిక నాయకులు ఎస్.ఏ.డాంగే, ఇంద్రజిత్ గుప్తా, పార్వతి కృష్ణన్, ఏ.బి.బర్ధన్, మగ్దూం మొయినుద్దీన్, రాజ్ బహుదూర్ గౌర్, కే.ఎల్.మహేంద్ర వంటి ప్రముఖులు ఏఐటీయూసీకి నాయకత్వం వహించారు.

దేశానికి సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని తీర్మానం చేసిన తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని నాయకులు గుర్తు చేశారు. స్వాతంత్రానికి ముందు, తరువాత కూడా కార్మిక హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు జరిపి





ట్రేడ్ యూనియన్ చట్టం, పారిశ్రామిక సంబంధాల చట్టం, కనీస వేతన చట్టం, బోనస్, గ్రాట్యుటీ, ఈఎస్ఐ, పీఎఫ్, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి 44 కార్మిక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.

**ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై విమర్శలు**

ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఏఐటీయూసీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, రైతు ఆదాయం రెట్టింపు, ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు వంటి హామీలు మోసపూరితంగా మారాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ, అంబానీ, ఆదానీలకు వేల కోట్లు బహుమతిగా ఇస్తూ కార్మిక వర్గంపై యుద్ధం చేస్తున్నారని అన్నారు.

100 సంవత్సరాలుగా పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, వాటిని వ్యాపారవేత్తలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను హరించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కనీస వేతనాల బోర్డు సిఫారసు చేసిన ఐదు జీవోలను అమలు చేయకపోవడం, 18 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీస వేతనాలు పెంచకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

**వారం రోజుల వేడుకలు**

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులపాటు బస్తీలలో, పని ప్రదేశాలలో సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎర్ర జెండాలతో ఎరుపుమయం చేస్తూ, సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించి పండుగ వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని ఏఐటీయూసీ రామగుండం నగర కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.

**కార్మిక వర్గ ఐక్యత అవసరం**

రామగుండం నియోజకవర్గంలోని మున్సిపల్, ఆర్టీసీ, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, సింగరేణి, సిమెంట్ ఫ్యాక్టరీలు, పవర్ ప్రాజెక్టులు, మెడికల్, అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎం, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు — అందరూ కార్మిక హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.12,000 ఆర్థిక సహాయం తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు అన్ని రంగాల కార్మికులకు భద్రత, ఉపాధి హక్కులు కల్పించే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు.



# భద్రాద్రి లో గంజాయిపై 'యుద్ధభేరి'

- **"చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" పేరుతో భద్రాచలం పోలీసుల మాస్ కాంపెయిన్.**
- **'డ్రగ్స్ రహిత ' సమాజమే లక్ష్యం!**
- **ప్రజల భాగస్వామ్యం అత్యవసరం: ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**భద్రాచలం అక్టోబర్ 30 ( డిడి9 వార్త )**

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ఏకైక లక్ష్యంగా భద్రాచలం పట్టణ పోలీసులు నడుం బిగించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం పట్టణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం' పేరుతో భారీస్థాయి మాస్ కాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతకు, ముఖ్యంగా ఆటో డ్రైవర్లకు మాదక ద్రవ్యాల వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు పట్టణంలోని క్షత్రియ సత్రంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు, దుష్పరిణామాలను సవివరంగా తెలియజేశారు.

ఈ ప్రాంతంలో గంజాయిని పూర్తిగా అరికట్టేందుకే 'చైతన్యం' కార్యక్రమం చేపట్టామని తెలిపారు. మాదక ద్రవ్యాల మాయలో పడి యువత తమ బంగారు భవిష్యత్తును ఏమాత్రం నాశనం చేసుకోకూడదు," అని హితవు పలికారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి --**

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రజల భాగస్వామ్యం చాలా అత్యవసరం అని ఏఎస్పీ ఉద్ఘాటించారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. "పట్టణంలో ఎవరైనా గంజాయిని అమ్మినా, రవాణా చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది," అని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే తక్షణమే పోలీసులకు అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం, కార్యక్రమంలో పాల్గొన్న ఆటో డ్రైవర్స్, యువతతో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ 'చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం' ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఎం నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి రావు, ఎస్ఐ సతీష్‌సహా పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్స్, భద్రాచలం యువత, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మగౌరవాన్ని వదులుకోము – అవమానాన్ని సహించము

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని ఖండించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు



**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**

పెద్దపల్లి జిల్లాలో గురువారం మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ మాదిగ ఆధ్వర్యంలో విద్యార్థులతో సన్నా సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకలినైనా భరిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోము... అవమానాన్ని సహించము అని స్పష్టం చేశారు. భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై జరిగిన పాశవిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దళితులపై జరుగుతున్న అన్యాయాలపై దేశ వ్యాప్తంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ మాదిగ మాట్లాడుతూ... నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగబోయే ఆత్మగౌరవ ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దళితుల గౌరవాన్ని ప్రపంచానికి చాటాలని కోరారు. ఏపూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ప్రపంచం మొత్తం ఖండించాలి, నిందితుడికి కఠిన శిక్ష పడే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నూరి ధర్మేందర్ మాదిగ, కాసిపేట రాజయ్య, దశరథం, కొండల రాజేందర్, ఎల్లస్వామి, ప్రసన్న, హర్షిత్, సౌమ్య, ఈశ్వర్, మల్లికార్జున్, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల బిడ్డకు వరంగల్‌లో ఉచిత ఎంబీబీఎస్ సీటు

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

నిరుపేద కుటుంబంలో పుట్టి, నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించింది సాలూరకు చెందిన యువతి మాహిన్ తమన్నా. వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న తల్లిదండ్రుల కుమార్తె అయిన తమన్నా, ప్రతిష్టాత్మకమైన ఎంబీబీఎస్ సీటును ఉచితంగా సాధించి, బోధన్ ప్రాంతానికే గర్వకారణంగా నిలిచింది. సాలుర గ్రామానికి చెందిన ఈ విద్యార్థిని, ఆచనపల్లిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ (ఇంగ్లీష్ మీడియం) ఫర్ గర్ల్స్1లో ఏడవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం చేసింది. అత్యంత నిబద్ధతతో చదివిన తమన్నా, మెడికల్ ఎంట్రన్స్‌లో 411 మార్కులు సాధించి, వరంగల్‌లోని మెడికల్ కాలేజీలో ఉచిత సీటును దక్కించుకుంది.

నిరుపేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినా, నాణ్యమైన విద్యనందించిన ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో తమన్నా అత్యంత శ్రద్ధగా చదివింది. ఆమె ఈ ఘనత సాధించడంపై సాలుర గ్రామస్తులు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజా మాట్లాడుతూ..మాహిన్ తమన్నా విజయం ఈ రెసిడెన్షియల్ విద్యాసంస్థల నాణ్యతకు నిదర్శనం. నిరుపేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని మాహిన్ నిజం చేసింది అని కొనియాడారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం మొత్తం తమన్నాను ఘనంగా అభినందించింది.





# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పట్టాలు అందజేత

**అక్టోబర్ 30 డిడి 9 వార్త వెంకటాపురం (నూగురు).**

వెంకటాపురం మండలం నూగురు గ్రామపంచాయతీ పరిధిలో ఐ.టి.డి.ఏ ఎస్టి కోటాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పల్నాటి ప్రకాష్‌రావు చేతుల మీదగా గురువారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం పేదల, రైతుల పక్షాన నిలబడుతుందని.. పేదలకు ప్రభుత్వం ద్వారా అందవలసిన అన్ని పథకాలు అందేలా చూస్తామని, తుఫాను ద్వారా నష్టపోయిన వరి పంట రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మావోయిస్టు స్మారక స్తూపం నేలమట్టం

**చర్ల, అక్టోబర్ 30 (డిడి 9 వార్త)**

చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గడ్ లో నక్సల్స్ కు వ్యతిరేకంగా ఆపరేషన్స్ దూకుడుగా కొనసాగుతున్నాయి. కేంద్ర పారామిలటరీ బలగాలు అడవులను అడుగడుగునా జల్లెడ పడుతున్నాయి. బీజాపూర్ జిల్లా తర్రెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గోటుంపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన స్మారక స్తూపాన్ని గురువారం భద్రతా బలగాలు కూల్చి వేసాయి. ప్రస్తుతం అడవుల్లో సిఆర్పిఎఫ్ బలగాలు కూంబింగ్ చేపడుతున్నాయి.

# శ్రీశైలం యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు

**పెద్దపల్లి, అక్టోబర్ 30 (డీడీ9 వార్త):**



కార్తీక మాసం సందర్భంగా గోదావరిఖని, పెద్దపల్లి మరియు కరీంనగర్ పట్టణ భక్తుల కోసం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేయబడిందని గోదావరిఖని డిపో మేనేజర్ ఎం నాగభూషణం ప్రకటించారు. ఈ బస్సు నవంబర్ 6వ తేదీ రాత్రి 8 గంటలకు గోదావరిఖని నుండి శ్రీశైలం వైపు బయలుదేరుతుంది. యాత్రలో భాగంగా నవంబర్ 7వ తేదీ మొత్తం రోజంతా శ్రీశైలం ప్రాంతంలోని పుణ్యక్షేత్రాలైన శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగం, శ్రీ భ్రమరాంబికా దేవి శక్తిపీఠం, పాలధార, పంచదార, శిఖరం, పాతాళగంగ మొదలైన పవిత్ర స్థలాల సంపూర్ణ దర్శనం చేయించబడుతుంది. అదే రోజు (నవంబర్ 7 సాయంత్రం) శ్రీశైలం నుండి తిరిగి బయలుదేరి, నవంబర్ 8వ తేదీ ఉదయం గోదావరిఖనికి చేరుకుంటుంది.

**చార్జీలు**

గోదావరిఖని నుండి రూ.2200
పెద్దపల్లి నుండి రూ.2100
కరీంనగర్ నుండి రూ.2000

భక్తులు ఈ పవిత్ర యాత్రా సదవకాశాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ఎం నాగభూషణం కోరారు.

# మావందిఖుర్దులో సోయాబీన్ కొనుగోళ్లు ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా బోధన్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్, నఫేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని బోధన్ మండలం మావందిఖుర్దు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో గురువారం ఆ సంఘం అధ్యక్షుడు ఉద్మీర్ లక్ష్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సోయాబీన్ కు క్వింటాల్ కు రూ. 5328 మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మనబి వీరభద్ర రావు, డైరెక్టర్ పోశెట్టి బీర్కూర్ శంకర్, సీఈఓ దేశ్‌ముఖ్, ఉమాకాంత్, ఏఈఓ ఉమ,సీడీసీ మాజీ ఛైర్మన్ పోతారెడ్డి, వైస్ ఎంపీపీ మాజీ గంగారెడ్డి, మాజీ సర్పంచులు రాము, లక్ష్మయ్య, రైతులు పండిత్ రావు, విట్టల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# దిశ మార్చుకొని... రాష్ట్రంపై విరుచుకుపడిన మెందా తుఫాను

- **తుఫాను దాటికి వనికిన ములుగు జిల్లా..**
- **జిల్లా వ్యాప్తంగా గురువారం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించిన కలెక్టర్.**
- **వరి రైతుపై తుఫాను పంజా..**
- **రైతు కంట రక్తపు కన్నీరు..**

**అక్టోబర్ 30 డిడి9 వార్త వెంకటాపురం.**

ఊహించని రీతిలో తీవ్ర తుఫాన్ మెందా తెలంగాణపై విరుచుకుపడింది. ఏకధాటి భారీ వర్షాలతో ఉత్తర ,దక్షిణ తెలంగాణ జిల్లాలను అతలాకుతలం చేసింది చాలా జిల్లాల్లో మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకు వదలకుండా వర్షం కురుస్తూనే ఉంది. వాగులు ఊళ్ళు ఒకటయ్యాయి. రహదారులు ఏరులయ్యాయి ,కొన్ని జిల్లాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి.. ఇల్లు చెట్లు కూలిపోయాయి. కొన్నిచోట్ల గ్రామాలను వరద ముంచెత్తింది. మంగళవారం రాత్రి ఏపీలో తీరం దాటిన తుఫాను అనూహ్యంగా తెలంగాణ వైపు దిశ మార్చుకోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ తుఫాను కోస్తాంధ్ర నుంచి చత్తీస్గడ్ ఒడిశాల వైపు వెళుతుందని భావించారు. అందుకు భిన్నంగా బుధవారం ఉదయం తర్వాత క్రమంగా దిశ మార్చుకుంది. ఉత్తరాంధ్ర తెలంగాణ సరిహద్దుల మీదగా దక్షిణ ఛత్తీస్గఢ్ వైపు కదులుతుంది. ఈ ప్రభావంతో కురిసిన వర్షాలకు ములుగు జిల్లా వణికిపోయింది. బుధవారం ఉదయం





నుంచి వీచిన బలమైన ఈదురు గాలులు ప్రజలను ఆందోళనకు గురిచేశాయి, ఈదురు గాలుల ప్రభావంతో గురువారం ములుగుజిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

**వరి పంటపై పంజా విసిరిన తుఫాను..**

ఊహించని రీతిలో వచ్చిన తుఫాను వెంకటాపురంఏజెన్సీలో వరి పంటపై పంజా విసిరింది. పది రోజుల్లో కోతకు సిద్ధమైన వరి పంట పొలాలు తుఫాను ప్రభావంతో నేలకొరిగాయి. ఆరుగాలం శ్రమించి పంట చేతికొస్తుంది అనే సమయంలో వచ్చిన తుఫానుతో రైతు కంట రక్తపు కన్నీరు కార్చింది. మండల వ్యాప్తంగా సుమారు 1000 ఎకరాలకు పైగా వరి పంట నేలకొరిగింది. ఈదురు గాలులు, వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తమకు తగిన న్యాయం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.



## లింబాద్రి నరసింహుడి కల్యాణానికి ఎదుర్కోలు వైభవం

**నిజామాబాద్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

భీంగల్ పట్టణంలోని లింబాద్రి గుట్టపై కొలువైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీవారి కల్యాణ ఎదుర్కోలు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రవణ ప్రయుక్త క్షేరాభిషేకం, నృసింహ ఏకాంక్షారీ హోవనము మరియు అన్నకూటోత్సవము ఆలయ పూజారులు ఆగమన శాస్త్రం మరియు సంప్రదాయం ప్రకారం ఈ కైంకర్యాలు జరిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్త నంబీ పార్థసారథి, ఆలయ పూజారులు, భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## భీమ్‌గల్‌లో నూతన లయన్స్ క్లబ్ ఏర్పాటు

**నిజామాబాద్, అక్టోబర్ 30(డిడి9 వార్త) :**

భీమ్‌గల్ మండలంలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ నూతనంగా ఏర్పాటు చేయబడింది. 21 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ క్లబ్, సమాజ సేవ లక్ష్యంగా ముందుకు సాగనుంది. క్లబ్ తొలి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పడాల పురందర్, కార్యదర్శి గజ్జెల చైతన్య, కోశాధికారి ఎడ్ల శేఖర్ లు, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పీఆర్వోగా పురస్తు లింబాద్రి, ఉపాధ్యక్షులుగా హన్మండ్లు, రమావత్ శ్రీకాంత్, భూక్యా లింబాద్రి, బర్ల సాగర్, ర్యాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

- **రైతన్నలకు సీతక్క బరోసా**
- **నష్టపోయిన పంటను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..**
- **అప్రమత్తంగా ఉండాలని సూచన**

**ఏటూరునాగారం,అక్టోబర్30 ( డిడి9 వార్త )**



నిన్న కురిసిన మొంథా తుఫాన్ కారణంగా ఏటూరునాగారం మండల లో పలు గ్రామాలలో వరి పంట, మిర్చి పంట ఈదురు గాలుల వర్షం ప్రభావంతో పంటలు నేలకొరిగాయని కోత వచ్చిన వరి మడు లలో వర్షం ప్రభావంతో నీళ్ళు నిలిచి వారి పంట నష్ట పోవడం జరిగిందని అన్నారు. మిర్చి పంట ఈదురు గాలులు వీచే కారణంగా మిర్చి చెట్లు విరిగి పోయి నెలకు ఒరిగాయని అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటను మిర్చి పంటను అగ్రికల్చర్ అధికారులతో రెవెన్యూ అధికారులతో నష్టపోయిన పంటలను పరిశీలించి అంచనా వేసి నష్టపరిహారం రైతులకు అందే విధంగా మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు... మొంథా తుపాన్ దృష్ట్యా ఏటూరునాగారం మండల రైతులు వరి పంటను బహిరంగ ప్రదేశాల్లో పంటలను నిల్వ ఉంచవద్దని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చేల వినయ్ కుమార్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ వంగపండ్ల రవి పాల్గొన్నారు.

# గంజాయి గుట్టు రట్టు

- **స్థానికుల సమాచారం తో అప్రమత్తమైన అధికారులు**
- **చాక చక్యంగా పట్టుకున్న**
- **మణుగూరు పోలీసులు**

**మణుగూరు, అక్టోబర్ 30, డిడి9 వార్త**

డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో చైతన్యం రావడంతో ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్లో గల చల్ల శ్రీనివాస్ తండ్రి నరసయ్య ఇంట్లో గంజాయి ఉందని నమ్మదగిన సమాచారం ఇవ్వగా ఉన్నత అధికారులకు తెలియజేసి గవర్నమెంట్ పంచుల సమక్షంలో స్థానిక డిఎస్పి రవీందర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు చల్లా శ్రీనివాస్ ఇంటిని సోదా చేయగా ఇంట్లో 3.5 కేజీల గంజాయి దొరకటం జరిగిందని మణుగూరు ఎస్ హెచ్ ఓ నాగబాబు ప్రకటనలు తెలిపారు. గంజాయిగల వ్యక్తిని విచారించగా తన అన్న కొడుకు అయినటువంటి చల్ల సతీష్ తన స్నేహితుడు రేపాకుల సాగర్ కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలంటే గంజాయి అమ్మితే వస్తాయని చెప్పి వారిద్దరూ సీలేరు నుండి గంజాయి తీసుకువచ్చి అమ్ముతుంటారు అని చల్లా




శ్రీనివాస్ కూడా అమ్ము కోవచ్చు అనే ఉద్దేశంతో ఇంట్లో నిల్వ ఉంచగా ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు నిన్నటి రోజు అనగా 29/10/2025 న సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చల్ల శ్రీను ఇంట్లో గల 3.5 కేజీ ల గంజాయి స్వాధీన పరుచుకొని శ్రీనివాస్ పై మరియు సీలేరు నుండి గంజాయి తీసుకు వస్తున్నటువంటి చల్లా సతీష్ మరియు రేపాకుల సాగర్ పై కేసు నమోదు చేయటం జరిగినది చల్లా శ్రీనివాసను గురువారం రిమాండ్ పంపించడం జరిగిందని తెలిపారు. అంతకుముందు చల్లా సతీష్ సాగర్ లను ములుగు జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో ఎస్సై, సిబ్బంది పాల్గొనారు.